# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 17 ఫిబ్రవరి 2025

Digital Edition




# తగ్గుతున్న భూగర్భ జలాలు

ప్రజా గొంతుక డెస్క్ వేసవి రాకముందే భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. బోరు బావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి.గత సంవత్సరం మార్చి నెలలో బోరుబావుల్లో నీరు తగ్గగా.. ఈ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారం నుంచే బోరు బావుల్లో నీరు తగ్గింది. మండలంలో దాదాపుగా ఈ సీజన్‌లో 7వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. చెరువులు, కుంటల్లో నీరు అడుగట్టిపోయాయి. రోజురోజుకూ భూగర్భ జలాలు తగ్గడంతో సాగు చేసిన వరి పంట పండుతుందో, ఎండుతుందోనని ఆందోళన చెందుతున్నారు. నీరు తగ్గడంతో గుడిమాల్కపూర్, టంకర గ్రామాల్లో వరి పంట ఎండిపోతుంది. అప్పుడే నెర్రెలు పారాయి. మరో పదిహేను రోజులు అయితే పంటలు పూర్తిగా దెబ్బతేనే పరిస్థితి నెలకొంది.

# కుంభమేళాకు అర్థమే లేదు.. ఇది పనికిరానిది

ప్రజా గొంతుక డెస్క్ న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన ప్రమాదంపై బీహార్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్పందించారు. " న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మృతికి రైల్వే శాఖ బాధ్యత వహించాలి. ఆ తప్పు మొత్తం రైల్వే శాఖ దే. ఇలా తొక్కిసలాట జరగడం అత్యంత బాధాకరం. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి. మహా కుంభమేళా నిర్వహించడంలో అసలు అర్థమే లేదు. అది పనికిరానిది.. భక్తులకు సౌకర్యాలు కల్పించ లేదు. అందువల్లే ఇలాంటి ఘటనలు జరిగాయి. 18 మంది ప్రయాణికులు చనిపోయారు అంటే రైల్వే శాఖలో ఇసుమంత కూడా చలనం లేకపోవడం దారుణమని" లాలూప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించారు. లాలు





# కృష్ణా జలాలను తరలిస్తున్న ఏపీ..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా జలాలను తరలిస్తుంటే కాంగ్రెస్ చోద్యం చూస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. కృష్ణా జలాల నుంచి ఏపీ ఇప్పటికే 646 టీఎంసీలు వినియోగించిందని, నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే కాంగ్రెస్ చలనం లేకుండా ఉందని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ పంట పొలాలను ఎండబెట్టిందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం ఏర్పడ్డ రాష్ట్రంలో.. ఒక్కొక్కటిగా అన్నింటినీ కాంగ్రెస్ గంగలో కలుపుతోందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలోని త్రీమెన్ కమిటీ దిక్కులేదు, సాగర్, శ్రీశైలంలో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ట్వీట్ చేశారు.

# రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటపై..ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట బాధాకరమన్నారు ప్రధాని మోదీ.మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు ప్రధాని మోదీ. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు ప్రధాని నరేంద్ర మోదీ.అటు న్యూఢిల్లీ తొక్కిసలాటపై స్పందించిన ఢిల్లీ మాజీ సీఎం అతిషి..మహాకుంభమేళాకు వెళ్తున్న భక్తులకు ఇలా జరగడం చాలా బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ, యూపీ ప్రభుత్వం కానీ ప్రజల భద్రత గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహించారు






# పోటీ చేసేందుకు సిద్ధంగా లేని బీఆర్ఎస్, బీజేపీ

ప్రజా గొంతుక డెస్క్ జీహెచ్ఎంసీ పాలకవర్గంలో కీలకంగా ఉన్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. మజ్లిస్ పార్టీతో కలిసి 15 స్థానాలను కైవసం చేసుకోవడానికి కసరత్తు చేస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలో ఒక్కసారి తప్ప ఇప్పటి వరకు ఏకగ్రీవానికే మొగ్గు చూపారు. ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉన్నా పోటీచేయడానికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సిద్ధం లేవు. ఇప్పటికే బీజేపీ అధ్యక్షుడు జీ.కిషన్ రెడ్డి స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు దూరంగా ఉండాలని అధికారికంగానే ప్రకటించారు. ఇక మిగిలింది బీఆర్ఎస్ మాత్రమే. ఆ పార్టీ అధినేత కేసీఆర్‌తో సోమవారం సమావేశం అనంతరం ప్రకటించే అవకాశముందని పలువురు కార్పొరేటర్లు చెబుతున్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్

## - కొండెక్కిన మటన్ రేటు

ప్రజా గొంతుక డెస్క్ చికెన్ మార్కెట్‌పై బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ పడింది. ఆదివారం అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ కు దూరంగా ఉంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో చికెన్ ధర కేజీ రూ.150 ఉంది. గత 15 రోజులుగా కేజీ చికెన్ ధర రూ.220 నుంచి...రూ.180-150కు ధర పడిపోయింది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మార్కెట్‌కు వచ్చే కోళ్ల సంఖ్య భారీగా తగ్గింది.బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ కొనుగోళ్లు తగ్గాయని వ్యాపారులు అంటున్నారు. చికెన్ తినవచ్చని ప్రభుత్వం చెబుతున్నా...ప్రజల్లో మాత్రం భయం వీడటం లేదు. తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో మాంస ప్రియులు చేపలు, రొయ్యలు, మటన్ వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో చేపల, మటన్ మార్కెట్లో రద్దీ నెలకొంది. రూ.800 ఉన్న కిలో మటన్ ఏకంగా నేడు రూ. 1000 వరకు ధర పలుకుతుంది. మటన్ షాపుల వద్ద జనం క్యూ కట్టారు. హైదరాబాద్ లో మటన్ మార్కెట్ వద్ద భారీగా జనాలు కనిపించారు.



# మళ్లీ పాల బండి పట్టిన మల్లారెడ్డి..

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్కూటర్ పై పాలు అమ్ముతూ సందడి చేశారు. తన పాత రోజులను గుర్తు తెచ్చుకున్నారు.మేడ్చల్ జిల్లా బోడుప్పల్లో ఓ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి వెళ్లారు. అక్కడ పాల డబ్బాతో కనిపించిన స్కూటర్ పై ఎక్కి కూర్చొన్నారు. ఇంకేముంది.. ఇక చకచకా ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఆ వీడియో వైరల్ అవుతోంది.బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయనకు సోషల్ మీడియాలో తెగ ఫ్యాన్ ఫాల్లోయింగ్ ఉంది. గతంలో పాలమ్మినా%ా% పూలమ్మినా.. కష్ట పడ్డా.. సక్సెస్ అయినా.. మల్లారెడ్డి చెప్పిన డైలాగ్ యూట్యూబ్ లో మస్త్ వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ రోజు మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాలోని బోడుప్పల్ లో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడ మల్లారెడ్డి పాల డబ్బాతో కనిపించిన స్కూటర్ కనిపించింది. వెంటనే తన పాత గుర్తుకు తెచ్చుకున్న మల్లారెడ్డి స్కూటర్ పై ఎక్కి కూర్చున్నారు. పాల బండిని చూడగానే తనకు పాత రోజులు గుర్తుకు వచ్చి అలా చేశారంటూ సోషల్ మీడియాలో తెగ కామెంట్లు చేస్తున్నారు.





## ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డు ఉన్నవారికి భారీ శుభవార్త

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో శుభవార్త అందించబోతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న ప్రభుత్వము, ఈసారి ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డు ఉన్నవారికి భారీ శుభవార్త అందించనుంది.రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచే ఈ కార్యక్రమానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. దీంతో రేషన్ కార్డు ఉన్నవారికి భారీ ఊరట కలగనుంది.ఈ పథకం అమలులో భాగంగా, ప్రభుత్వం ఇప్పటికే 4.59 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సిద్ధం చేసింది. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున బియ్యం అందించనుంది.సంక్రాంతి పండుగకే ఈ పథకాన్ని ప్రారంభించాలని భావించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అయితే, ఉగాది సందర్భంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు అధికారులు తుది సన్నాహాలు చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు దారులందరికీ ఈ సన్నబియ్యం పంపిణీ చేయనుండగా, కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులకు ఇది వర్తిస్తుందా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.జనవరి 26న రిపబ్లిక్ డే రోజున కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవగా, అది ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే, కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసినవారికి ఈ పథకం వర్తించాలా? లేదా పాత కార్డు కలిగినవారికే పరిమితమా? అనే అంశంపై ఇంకా స్పష్టత లేదు.

## కుల సర్వేలో నమోదు చేసుకొనుటకు మరో అవకాశం. జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన సామాజిక-ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ.కుల సర్వేలో నమోదు చేసుకొనని కుటుంబాలకు ది.16.02.2025 నుండి ది.28.02.2025 వరకు ఈ క్రింది 3 విధాలుగా నమోదు చేసుకొనుటకు మరొక్కసారి అవకాశం కల్పించనైనది.టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకొనుట.పౌరులు / కుటుంబ పెద్ద ఎవరైనా ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 కు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల లోపు కాల్ చేసి నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించబడినది.ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకొనుట.పౌరులు / కుటుంబ పెద్ద ఎవరైన వారి మండల ప్రజా పరిషత్ కార్యాలయం / మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించబడినది.ఆన్ లైన ద్వారా నమోదు చేసుకొనుట.పౌరులు / కుటుంబ పెద్ద ఎవరైన ఈ క్రింద తెలిపిన వెబ్ సైట్ నుండి సర్వే ఫారమును డౌన్లోడ్ చేసుకొని, అట్టి ఫారమును నింపి దగ్గరలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం / మున్సిపాలిటి కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద సమర్పించి కూడా నమోదు చేసుకోడానికి అవకాశం కల్పించబడినది.కావున జిల్లాలోని పౌరులు పై అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా భద్రాద్రి కొత్తగూడెం.కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్,ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డు ఉన్నవారికి భారీ శుభవార్త

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల బాబురావు
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి/ ప్రతినిధి(నవీన్):



తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో శుభవార్త అందించబోతోంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న ప్రభుత్వము,ఈసారి ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డు ఉన్నవారికి భారీ శుభవార్త అందించనుంది.రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది.ఇప్పటి నుంచే ఈ కార్యక్రమానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది.దీంతో రేషన్ కార్డు ఉన్నవారికి భారీ ఊరట కలగనుంది.ఈ పథకం అమలులో భాగంగా,ప్రభుత్వం ఇప్పటికే 4.59 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సిద్ధం చేసింది.రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున బియ్యం అందించనుంది.సంక్రాంతి పండుగకే ఈ పథకాన్ని ప్రారంభించాలని భావించినప్పటికీ,కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది.అయితే,ఉగాది సందర్భంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు అధికారులు తుది సన్నాహాలు చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు దారులందరికీ ఈ సన్నబియ్యం పంపిణీ చేయనుండగా,కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులకు ఇది వర్తిస్తుందా అన్నది స్పష్టత రావాల్సి ఉంది.జనవరి 26న రిపబ్లిక్ డే రోజున కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవగా,అది ఇప్పటికీ కొనసాగుతోంది.అయితే,కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసినవారికి ఈ పథకం వర్తించాలా? లేదా పాత కార్డు కలిగినవారికే పరిమితమా?అనే అంశంపై ఇంకా స్పష్టత లేదు.

## ఆర్టీఐ దరఖాస్తు దారుడు కి పూర్తి సమాచారం ఇవ్వనిచో కేసు పెట్టవచ్చు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తరువాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని అంటున్నారు.ఉద్యోగులు అలా లేదు అనే ముందు అట్టి ఫైళ్లు ఏమైయ్యాయి కనబడని ఫైళ్లు పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా లేదా చేయకపోతే ఎందుకు చేయలేదు.అంతనీర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారు.ఉద్యోగ బాధ్యతల్లో తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తున్నారా లేదా అలా పోలీసు కంప్లైంట్ ఇవ్వని అధికారిపై ఆర్టీఐ దరఖాస్తు దారుడు కేసులు పెట్టవచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఫైళ్లు పోయినా చర్యలు లేవా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు. ఇకపై ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన సోదరి సోదరులారా అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో అట్టి సమాచారం వారి వద్ద లేదని భావించి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయం స్వయంగా సమాచార కమిషన్ వారు తెలిపారు. ఇకపై ఆర్టీఐ కార్యకర్తలు గుర్తు ఉంచుకొని అట్టి అధికారులపై చర్యలు కొరకు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయవచ్చు.

## అమ్మాయి చేతిలో ఓడిన సిగ్గు రాలేదా.... దయాకర్ రావు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకుబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



:చిన్న అమ్మాయి చేతిలో చిత్తుగా ఓడిపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు సిగ్గు లేకుండా అబద్ధపు జ్యోతిష్యం చెబుతున్నాడు.25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ను వదిలిపెడతారు అని భ్రమలు పలికే ముందు మీ పార్టీకి చెందిన 10 మంది ఎక్కడ పోయారో తెలుసుకోండి.ఎస్సీ వర్గీకరణ,కుల గణన వంటి చారిత్రాత్మక నిర్ణయాలు మా ప్రభుత్వమే తీసుకుంది.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సుస్థిరంగా ఉంది.. ఇది మీకు ఎందుకు మింగుడు పడడం లేదు.కేటీఆర్ ఎప్పుడూ జైలుకు వెళతాడో చెప్పగలరా..కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటికి వస్తారు మీ జ్యోతిష్యంలో చెప్పగలరా..కాంగ్రెస్ కు పట్టం కట్టే ముందు మీ గతి తెలుసుకోండి.

## కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా ఎన్నికైన మీనాక్షి నటరాజన్ కి అభినందనలు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నాగేందర్):



తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకుబ్ తెలిపారు.1999 సంవత్సరంలో (ఎన్ ఎస్ యు ఐ)అధ్యక్షురాలిగా ప్రస్థానం ప్రారంభించిన మీనాక్షి నటరాజన్ తదనంతరం 2008లో ఏఐసీసీ కార్యదర్శి ఎంపికయ్యారన్నారు. 2022లో భూదానోద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మీనాక్షి నటరాజన్ తెలంగాణలో పర్యటించారని గుర్తు చేశారు.2023 సంవత్సరంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల పరిశీలకురాలుగా పని చేసిన మీనాక్షి నటరాజన్ నేడు కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా రావడం ఆనందంగా ఉందన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మీనాక్షి నటరాజన్ ను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమించినందుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.మీనాక్షి నటరాజ్ సారథంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మరింతగా బలోపేతం కావాలని ఆశిస్తున్నట్లు కలకోట్ల యాకూబ్ తెలిపారు.

## ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే కృషి చేయాలి

– బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వార్డు నెం.132, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, ఏ ప్రభుత్వంమైనా ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు..అనంతరం స్థానికులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే కు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహ, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి,స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మోదీకి కులం లేదు,దేశమే కుటుంబం

కాంగ్రెస్ పార్టీలోనే కుల రాజకీయాలు ఎలా నడుస్తున్నాయో అందరికీ తెలుసురేవంత్ రెడ్డి మాటలేమో ఎక్కువ, పని మాత్రం సున్నా బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,ముఖ్యంగా రేవంత్ రెడ్డి,ప్రధాని నరేంద్ర మోదీ మీద అర్థంలేని విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఆయన ఇప్పుడు మోదీ కులం గురించి మాట్లాడుతున్నారు.కానీ నిజం ఏమిటో ప్రజలకు తెలుసుకోవాలి మోదీకి కులం లేదు.. దేశమే కుటుంబం నరేంద్ర మోదీ తన జీవితాన్ని దేశసేవకే అంకితం చేశారు.కుటుంబం,స్వప్రయోజనాలు,వర్గపోట్లు ఇవేమీ ఆయన రాజకీయాల్లో లేవు.సామాన్య కుటుంబంలో జన్మించి,కష్టపడి,ప్రజల మద్దతుతో ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారు.ఆయన జీవితం ఓపెన్ బుక్ కానీ,కుల రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ స్టైల్ మోదీని ఓబీసీ కులానికి పరిమితం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది.కానీ ఆయన ఒక్క కులానికి చెందిన నేత కాదు.. దేశాన్ని ముందుండి నడిపిస్తున్న మహానేత అన్ని వర్గాల ప్రజలు మోదీ కి మద్దతు ఇస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్లో కుల రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఫ్యాక్షన్లు,కుల సమీకరణాలతో ఆ పార్టీ ముందుకు వెళ్లడం అందరికీ తెలుసు.మోదీ మీద మాట్లాడే ముందు రేవంత్ రెడ్డి తన పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవాలి.ఓబీసీ సంక్షేమానికి నిజమైన మార్గదర్శి మోదీ.గాంధీ కుటుంబం మండల్ కమిషన్ దెబ్బకు ఎందుకు భయపడింది? కాంగ్రెస్ పార్టీ నిజంగా ఓబీసీల గురించి ఆలోచించి ఉంటే,గత 70 ఏళ్ల పాలనలో వాళ్ల కోసం ఏం చేసింది? రాహుల్ గాంధీకి ఓబీసీల మీద ప్రేమ ఉంటే,ఎందుకు వారికి అవకాశాలు కల్పించలేదు?రేవంత్ రెడ్డి – మాటల మాంత్రికుడు,పనిలో సున్నా.విమర్శించడం ఒకటి,కానీ అభివృద్ధికి ఏమైంది? తెలంగాణ కోసం రేవంత్ ఏమైనా తెచ్చారా? ఎలాంటి కొత్త ప్రాజెక్టులు,ఉపాధి అవకాశాలు కల్పించారా? ప్రజలు ఇప్పుడు మాటలు కాదు,పని చూడాలని చూస్తున్నారు.కాబట్టి,రేవంత్,మోదీ మీద విమర్శలు చేసే ముందు,మీ పార్టీ పరిస్థితిని చూసుకోండి.మోదీనాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోంది.అందుకే ప్రజలు మూడోసారి మోదీనే ప్రధాని చేయాలని నిర్ణయించుకున్నారు.



# కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన...

మండలమైనార్టీఅధ్యక్షులు శాలిభాష.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణ జాతిపిత, రైతు బాంధవుడు,అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్రసాధకులు,భిఆర్ఎస్,పార్టీఅధినేత,తెలంగాణరాష్ట్ర,మాజీముఖ్యమంత్రివర్యులుకే.చంద్రశేఖరరావుగారికి,జన్మదినశుభాకాంక్షలు తెలియజేసినజో గులాంబగద్వాలజిల్లా, ఇటిక్యాల మండల మైనారిటీఅధ్యక్షులు మహమ్మద్ శాలి భాష.

# కేంద్రం వివక్షత పై నోరు విప్పని కిషన్ రెడ్డికి కాంగ్రెస్ పై మాట్లాడే హక్కు లేదు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ రాష్ట్రానికి నయా పైసా నిధులు ఇవ్వకుండా రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా తెలంగాణపై వివక్ష చూపుతుంటే నోరు విప్పని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు) విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుంటే కిషన్ రెడ్డి నిమ్మకు నీరెత్తన్నట్లు ప్రవర్తిస్తున్నారని దుయ్య బట్టారు కిషన్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే రాష్ట్ర విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు కర్మాగారం కాజిపేట్ రైల్వే కోస్ట్ ఫ్యాక్టరీ గిరిజన హార్టికల్చర్ యూనివర్సిటీలకు నిధులు నవోదయ కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు కు నిధులు విడుదల చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎండి.యూసుఫ్(తబ్బు)సవాల్ విసిరారు.



# మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

తెలంగాణ జాతిపిత,రైతుబాంధవుడు,అపర భగీరథుడు,తెలంగాణ రాష్ట్ర సాధకులు,బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫిబ్రవరి 17న జన్మదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెబ్బేరు మండల కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు

ప్రజా గొంతుక పెబ్బేరు:

పెబ్బేరు పట్టణంలో12 వ. వార్డుకు చెందిన కీ. శే. తొండ మన్యం వారి కుమారుడు తొండ భరత్ కుమార్ వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కోరే నరేందర్,టీ. వరల్డ్ మహేష్, నాగరాజు గౌడ్, మిద్దె శ్రీకాంత్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు, టిపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి16,కొండమల్లేపల్లి.




మాజీ ఎంపీపీ %డ% జెడ్పిటిసి కీర్తి శేషులు జటమోని అంజయ్య గార్ల కుమార్తె వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు పి ఏ పల్లి లో చిలుకమర్రి గల ప్రీమ్ గార్డెన్ లోని జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. డాక్టర్ వేణుధర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుకార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవదంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి16,కొండమల్లేపల్లి.



మైనాంపటి వెంకట్ రెడ్డి గార్ల కుమార్తె వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లెపల్లి దేవరకొండ రోడ్డు గల జానప్రియ గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.



# తెలంగాణ రజక సంఘం మంచిరియాల్ జిల్లా అధ్యక్షులు తంగళ్లపల్లి వెంకటేష్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన రజక సంఘం సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిరియల్:

మంచిరియల్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు తంగళ్లపల్లి వెంకటేష్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన రజక సంఘం నాయకులు ఈ యొక్క వివాహ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి, పాయిరాల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు, ముష్క శంకర్, బీజోన్ టౌన్ ప్రెసిడెంట్ నడిగొట తిరుపతి, మందమర్రి మండల్ కన్వీనర్, పైతర్ ఓదెలు, మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ గంగరాజుల రామ్ చందర్, జిల్లా మహిళకమిటీ సభ్యురాలు అలుగునురి రజిత, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, సిపిఎం పార్టీ నాయకులు జోడింకి చందు, మరియు తదితరులు పాల్గొన్నారు

# అచ్చంపేట లో పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్న డ్రైవింగ్ స్కూల్స్.. పట్టించుకోని అధికారులు..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఆర్టీఏ నిబంధనలు తమకు వర్తించవంటూ డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. డ్రైవింగ్ స్కూల్ లో డ్రైవింగ్ కు వినియోగిస్తున్న వాహనాల స్థితి పై అధికారులు నిఘా పెట్టకపోవడంతో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లో డ్రైవింగ్ శిక్షణ నిర్వాహకులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు.రికార్డుల్లో పేర్కొన్న నెంబర్ కలిగిన వాహనం రోడ్ల పై కనిపించదు. రవాణా శాఖ నుంచి ఒక వాహనానికి ఒక అనుమతి మాత్రమే ఉంటుంది. ఒక వాహనం పర్మిషన్ మీద పదుల సంఖ్యలో వాహనాలు నడుపుతూ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. శిక్షణ కేంద్రాల నిర్వహకులు మొదట పది రోజుల పాటు సిమ్లేటర్ పై నేర్పించాల్సి ఉంటుంది. తర్వాత ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలి. ఇలా కాకుండా నేరుగా కార్ ఎక్కించి తక్కువ సమయంలో ఎక్కువ మందికి శిక్షణ ఇస్తున్నారు. కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు అధికంగా పెరగడంతో ఎడా, పెడా తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు ఇష్టానుసారంగా ఫీజులు తీసుకుంటూ.. పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకుండానే, రోడ్డు భద్రత సూచికల పై అవగాహన కల్పించకుండా లైసెన్సులు ఇప్పిస్తున్నారు. ఈ కారణంగా రోడ్డు పై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఆర్టీఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేపట్టకపోవడంతో అంతా తమ ఇష్టమని శిక్షణ కేంద్రం నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణ పై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది. అనుమతి లేని డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ ఇస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన లయన్స్ క్లబ్ రీజన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ భాగంలో భాగంగా కుంభమేళ విశిష్టతను ప్రదర్శించిన జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ను రీజన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అందుకున్నారు.ఉత్తమ కార్యదర్శి,కోశాధికారిగా కడకుంట్ల నరేష్,కట్ల నర్సయ్య,ఉత్తమ లయన్ దంపతులుగా మ్యాకల అనురాధ రమేష్ అవార్డులను అందుకున్నారు. 2024 -25 సంవత్సర లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలక్కు గుర్తింపుగా అవార్డులు పొందారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి,ఆడేపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,పారిపెల్లి శివ ప్రసాద్, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి జీవికి నీరే ఆధారం మునుకుంట్ల వెంకటేశం జల సాధన సమితి మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మునుకుట్ల వెంకటేశం గౌడ్,వరకాంతం పెంటారెడ్డి.ఎర్ర పెంటయ్య. ఎర్ర రాములు.ఆదివారం నాడు పీపల్ పహాడ్ గ్రామంలో జలసాధన సమితి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జలసాదన సమితి మండల కమిటీ నాయకులు మునుకుంట్ల వెంకటేశం మాట్లాడుతూ ప్రతి జీవికి నీరే ఆధారమని,ఆ నీరే లేకపోతె మనిషి మనుగడకే ప్రమాదమని అన్నారు.చౌటుప్పల్ ప్రాంతంలో సాగునీరు లేక వెనుకబడి పోయిందని పాలకులు ఈ ప్రాంతం మీద దృష్టి పెట్టాలని ఈ ప్రాంత రైటంగానికి సాగు చేసుకొనుటకు సాగు నీరు తీసుకురావాలని ప్రభుత్వ పెద్దలకు మనవి చేశారు. దేశానికీ అన్నం పెట్టె రైతునే కాపాడుకోలేకపొతే దేశానికీ అన్నం పెట్టె నాధుడే లేకుండా పోతాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి జలసాధన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బొమ్మిడి నర్సిరెడ్డి. బద్దం అంజిరెడ్డి. అధ్యక్షులుగా చీర్క రంగారెడ్డి ఉపాఅధ్యక్షులుగా మెట్టు మహేశ్వర్ రెడ్డి.రోషణగారి యాదయ్య.ఎర్ర బుచ్చయ్య.ఎర్ర శ్రీశైలం యాదవ్. చిలివేరు సత్తయ్య. ప్రధాన కార్యదర్శిగా. నూనె సాదేవ్ యాదవ్.కోశాధికారిగా.రోషనగారి మల్లేష్ గౌడ్.కార్యదర్శులుగా.ఎర్ర యాదయ్య యాదవ్ నల్లంకి బుచ్చయ్య గౌడ్. బత్తుల కృష్ణ గౌడ్.భీమిడి శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాదగిరి, సురుకంటి మోహన్ రెడ్డి, గ్రామ రైతు పెద్దలు.ప్రజలు పాల్గొన్నారు.

# మాల దాసరిలను గ్రూప్-1లో చేర్చాలి

మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య
ప్రజా గొంతుక న్యూస్/స్టేషన్ ఘనపూర్/ప్రతినిధి(ప్రసాద్):



మాల దాసరి (హరిదాసుల)వర్గీకరణను సరిచేసి మాకు న్యాయం చేయాలని మాల దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య డిమాండ్ చేశారు ఆదివారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ రిజర్వేషన్ మార్పుల పేరుతో మాల దాసరి హరిదాసులను అభివృద్ధి చెందిన గ్రూప్-సి లో చేర్చి వారి హక్కులను హరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.సంక్రాంతి ముందు భోగి పండుగ రోజున మేము ఆడే పాడే పాటలతో మాల దాసరిలు హరిదాసులుగా గుర్తింపబడుతూ ఉండేవారమని కానీ ఇప్పుడు మాల దాసరులను మాల దాంట్లోని ఉపకులాల్లో విలీనం చేసేశారని ఇది మాల దాసరి (హరిదాసుల) హక్కులపై జరుగుతున్న అన్యాయానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాల దాసరి (హరిదాసు)లను వేరే ఉపకులాల్లో కలిపే బదులు సంచార జాతుల్లో ఒక్కటిగా గుర్తించి మాల దాసరి కుటుంబాలను గ్రూప్-1లో చేర్చే వరకు మా పోరాటం ఆగదని ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పదివేల మంది మాల దాసరి హరిదాసుల వేషధారణలో గాంధీభవన్ ను ముట్టడిస్తామని రేండ్ల సమ్మయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం తమ డిమాండ్ ను పరిష్కరించే వరకు మాల దాసరి (హరిదాసు)ల పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 1819తేదీలలో మిర్యాలగూడలో సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సమావేశాలు

**పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,**
**జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య (ఎం సి పి ఐ యు )తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు పోరాటాల పురిటి గడ్డ ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 18 .19 తేదీలలో స్వాగత్ గ్రాండ్ హెూటల్ లో నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంసీపీఐయు ఎర్రజెండా ముద్దుబిడ్డలు అమర జీవులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ లకు జన్మనిచ్చిన ఈ గడ్డపై జరిగే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శులు హాజరవుతున్నారని, సమావేశంలో పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల నిర్మాణం, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని వివరించారు. కేరళ రాష్ట్రంలో జరిగిన ఆర్ఎంపిఐ, ఎంసీపీఐయు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కమిటీ చేసిన నిర్ణయాలు, రాష్ట్ర రాజకీయ రిపోర్ట్, మార్చి నెలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ పట్టణంలో జరిగే అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్)!అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య. (ఏఐటి డబ్ల్యూ ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐఎఫ్డి వై), ఏప్రిల్ నెలలో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే ఐక్య ప్రజానాట్యమండలి (యూపీఎన్ఎం) అఖిల భారత కార్మిక సమాఖ్య (ఏఐసిటియు)ప్రజా సంఘాల జాయింట్ కమిటీ జనరల్ బాడీ సమావేశాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ సమావేశాలకు మన రాష్ట్రం నుండి హాజరయ్యే ప్రతినిధుల ఎంపిక, ఎంసిపిఐ యు వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే మద్ది కాయలఓంకార్, శత జయంతి వార్షికోత్సవాల నిర్ణయాలు, రాజకీయ క్లాసులు, బిఎల్ఎఫ్ కార్యక్రమాలు, ప్రజాసంఘాలపై కేంద్రీకరణ, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి, మద్ది కాయల అశోక్ ఓంకార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి హాజరవుతున్నారని వెంకన్న,నజీర్ వివరించారు.

# విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం డిఇఓ రమేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



విద్యార్థులకు విభిన్న నైపుణ్యాలను పెంపొందించడానికి అవకాశాలను పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు కల్పిస్తూ కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతతోకూడిన నాయకత్వ లక్షణాలు వారి భవిష్యత్తు జీవిత విజయానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని నాగర్ కర్నూల్ విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు.కలెక్టర్‌గా ఎం. యశ్వంత్,డీఈవోగా ఐ.రామ్ చరణ్, ఎంఈవోగా బి.విజయ్ కుమార్, ఎంఈఓగా ఏ.శివమణి,యస్ఓగా సైదులు,బి.చరణ్ వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థులే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతుంటారని, వారి అవసరాలను గుర్తించి సిబ్బంది ఎల్లవేళలా పని చేయాలని సూచించారు.విద్యార్థులకు చిన్నతనం, పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు.తద్వారా మనం వారిని మంచి నాయకత్వ లక్షణాలు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దగలుగుతామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టరుల అధికారి షర్ఫుద్దీన్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, యు.ఆర్.ఎస్ ప్రిన్సిపల్ వి.రాధా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా లక్ష్మీకాంత్ ను అభినంధించిన ఆర్యవైశ్య ప్రముఖులు

ఆర్యవైశ్యులందరి సహకారంతో ముందుకెళ్తా. జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 16) సూర్యాపేట:



జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ఇటీవల నియమితులైన చల్లా లక్ష్మీకాంత్ ను జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని మాట్లాడారు.ఆర్యవైశ్య కమ్యూనిటీలో అనేక సంఘాలు ఉన్నాయని, ఎవరు ఏ సంఘంలో పనిచేసిన ఆర్యవైశ్య మహాసభకు సహకరించాలని అన్నారు. ఆర్యవైశ్యులలో ఏ సమస్యలున్న సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కొన్ని సందర్భాలలో ఏకాభిప్రాయం కుదరకపోయినా కలుపుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.పదవులను స్వీకరించడంతో బాధ్యతలు మరింతగా పెరుగుతాయని అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పేర్కొన్నారు.అనంతరం చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులందరి ఆశీర్వాదం, అంగీకారంతోనే పదవి చేపట్టినట్లు తెలిపారు.తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ముమ్ముందు అందరి సహాయ సహకారాలు, సూచనలతో ముందుకు సాగుతూ ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి, పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, బండారు రాజా, వెంపటి సురేష్, గట్టు శ్రీనివాస్, ఈగ దయాకర్, కక్కిరేణి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్,తప్పి గాంధీ, మొరిశెట్టి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ, స్వామి బుచ్చయ్య, ముప్పారపు నాగేశ్వరరావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, కర్నాటి రవికుమార్, శ్రీకాకుళపు, చలపతిరావు, బెలిదే శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, మొరిశెట్టి కోటేశ్వరరావు,యామ ప్రభాకర్,చల్లా లక్ష్మీప్రసాద్,పబ్బా ప్రకాష్,బోనగిరి భాస్కర్, పైడిమర్రి కేశవులు,చల్లా లక్ష్మయ్య, కర్నాటి వంశీ, వంగవేటి రమేష్, ఉప్పల రమేష్, గుండా వెంకన్న,మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు రావాలని చింతల నాగరాజు కు ఆహ్వానం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆదివారం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, దళిత సంక్షేమ సంఘ జాతీయఅధ్యక్షుడు బూదాల అమర్ బాబు, దళిత సేన జాతీయ అధ్యక్షులు అవిజే జేమ్స్, బహుజన సేన అధ్యక్షులు ఆంజనేయులు, కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో కలిశారు.వచ్చేనెల మార్చి ఒకటిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సదస్సుకు ముఖ్య అతిథులుగా రావాలని చింతల నాగరాజు కు ఆహ్వాన పత్రిక అందించారు.నాగరాజు సానుకూలంగా స్పందించి సదస్సుకు తప్పకుండ హాజరైతానని తెలియజేసారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు మాట్లాడుతూ.... మన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము బడుగు బలహీన వర్గాల, దళితులు,మైనార్టీల కోసము పనిచేసే ప్రభుత్వమని తెలియజేశారు. మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి మొట్టమొదటిగా మన పాఠ్య పుస్తకాలలో రాజ్యాంగం గురించి తెలియజెప్పింది మన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సు అందరూ హాజరై విజయవంతం చేద్దామని హామీ ఇచ్చారు.

# తైక్వాండో పోటీలో మార్షల్ కింగ్ అకాడమి విద్యార్థులు సత్త చాటారు

తెలంగాణ రాష్ట్ర 8వ,తైక్వాండో పోటీలో మార్షల్ కింగ్ అకాడమి విద్యార్థులు పథకాలతో రానించారు
వికారాబాద్ జిల్లా జనరల్ రాజపురం సెక్రటరీ రాజు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ తైక్వాండో మార్షల్ కింగ్ అకాడమి విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర 8వ,తైక్వాండో పోటీలో మార్షల్ కింగ్ అకాడమి విద్యార్థులు పథకాలతో రానించారని వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ రాజపురం రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16వ తేదీ ఫిబ్రవరి రోజు సరూర్నగర్ స్టేడియం హైదరాబాద్ లో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ,రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మార్షల్ కింగ్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు పూమ్సే మరియు క్యూరిగ్గి విభాగాలలో 4 బంగారు,4 వెండి మరియు 6కాంస్య పథకాలను సాధించడం గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా ఈ పథకాలు సాధించి పరిగి ప్రాంతానికి పేరు ప్రాఖ్యతలు తీసుకురావడం గర్వాంగా ఉందని అన్నారు.తైక్వాండో ఒలంపిక్స్,స్పోర్ట్స్ గా ఎంతగానో ప్రాచుర్యం పొందిందని పేర్కొన్నారు.ఈ క్రీడల్లో పరిగి ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పథకాల సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ రాజు మరియు కోచ్ బద్దయ్య, నిఖిల్,హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి16,కొండమల్లేపల్లి.



మైనంపాటి రాణి - వెంకట్ రెడ్డి గార్ల కూతురు వివాహ మహెూత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లేపల్లి దేవరకొండ రోడ్డు జనప్రియ గార్డెన్ లో జరిగిన వివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# యువత ఉపాధి రంగంలో రాణించాలి

శ్రీనివాస ఆటోమొబైల్ షాపును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్ర భూపాల్ రావు, ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):






వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన శ్రీనివాస ఆటోమొబైల్ షాపును జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్ర భూపాల్ రావు, ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు చేతుల మీదుగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు. కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు సారా శ్రీనివాస్, రామకృష్ణ,మోనాచారి, ఆర్. వెంకట్,సి. వెంకటయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బొల్ల భీమయ్య,చెన్నయ్య, చిన్నరాములు,సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్,బోయిని భీమయ్య,కృష్ణయ్య,పూజారి కన్నయ్య, రవి,యువకులు, కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.



# మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ పరధిలోని మెట్టుకానిగూడలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయం కమిటీ సభ్యులు నిర్వహించిన మల్లన్న జాతరలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, బాల మల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ టి మాథ్యూస్ చర్చ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సంజయ్ గాంధీ నగర్ పరధిలోని షాపూర్ నగర్ లో నూతనంగా నిర్మించిన ఎస్ టి . మాథ్యూస్ చర్చ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆదివారం ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కె అనిల్ కుమార్ (బుజ్జి), 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సల్మాన్ రాజ్, భాస్కర్ రెడ్డి, గొల్ల జాన్, రోషన్, నర్సింహా రెడ్డి, శ్యామ్, చారీ పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 18 న హైదరాబాదులో జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయండి.

హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.
హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ పోస్టర్ల ను విడుదల చేసిన ఆర్ఎంపి సంఘ నాయకులు.
హుజూర్నగర్ ప్రజా గొంతుక న్యూస్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి ల సమావేశం ఆదివారం టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘ ముఖ్యులతో నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవం గల వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వపరంగాగుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల ఆర్ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు సన్నిధి వెంకటేశ్వర్లు కే లింగయ్య కే జానయ్య బి రామారావు బ్రహ్మం షేక్ మీరా పూల రాజు ఏడుకొండలు అమీనా హనుమంతు గురవయ్య నాగేశ్వరరావు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించినకాంగ్రెస్నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన తగుళ్ల సత్తయ్య- వెంకటమ్మ దంపతుల కుమార్తె అనూష- శివరామకృష్ణ ల వివాహ మహోత్సవం ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎం ఏ బేగ్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్ గౌడ్, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, గుర్రంపోడు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య యాదవ్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాల యాదయ్య,షేక్ సయ్యద్ మియా,గంగసాని రవీశ్వర్ బాబు,జాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధి కులం తెలియదనడం సిగ్గు చేటు.

బీజేపీ భూస్థాపితం కాక తప్పదు. హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కులం తెలియదు అని అనడం సిగ్గు చేటు అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ విమర్శించారు, అన్ని వర్గల కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటం వారికి నచ్చడం లేదు అని ఆయన అన్నారు, రాబోయే కాలంలోకాబోయే ప్రధాని రాహుల్ గాంధి అని తెలిసి నెహ్రూ కుటుంబాన్ని బీజేపీ నేతలు కించ పరుచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, కుల మత రాజకీయం చేసే బీజేపీ భూస్థాపితం కాకా తప్పదని ఆయన అన్నారు, రాహుల్ గాంధీ గారి కులం పండిట్ బ్రాహ్మణ కులం అని అన్నారు.

# క్రికెట్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గుండెబోయిన వేణు యాదవ్ ఎన్నిక

ప్రజా గొంతుక/ న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల మండల పరిధిలో గల వివిధ గ్రామాల క్రీడాకారులు సమావేశమై చౌటుప్పల్ మండల క్రికెట్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గుండెబోయిన వేణు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జర్పీగల జ్ఞానేశ్వర్ పదవీకాలం రెండు సంవత్సరాలు పూర్తి అయినందున నూతన ఎన్నిక జరిగినది. ఈ ఎన్నికల కార్యక్రమంలో సుర్వి నరసింహగౌడ్ బొబ్బిళ్ళ మురళి,బాబాషరీఫ్ పాల్గొన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుని పక్షాన నిలబడతానని ,అందరికీ సహకరిస్తానని చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో కే మహేష్ బి సాయిరాం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభిమాని మొక్కూ బడి,మైసమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నాగర్ కర్నూలు జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలోని నాయినిపల్లి మైసమ్మ దేవాలయమును ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ దర్శించుకున్నారు. పదర మండలము వంకేశ్వరం గ్రామానికి చెందిన అమ్మా టెంట్ హౌస్ తిరుపతి గత ఎన్నికల ముందు డా.వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలుస్తే మొక్కూ తీర్చుకుంట అని మొక్కడం జరిగింది. ఆదివారం ఈ రోజు మొక్కుబడి తీర్చుకోవడం జరిగింది. ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ కు మైసమ్మ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు,ఛైర్మెన్ అహ్వానం పలికి సన్మానం చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి,మాజీ సర్పంచ్ దశరథం,నాయకులు జెట్టెప్ప, కుంద మల్లికార్జున్,సుబ్బదాస్,అనిల్, హరికృష్ణ,విజ్జు తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ మరియు వేద గణిత గ్లోబల్ లెవల్ పోటీ పరీక్షలో, కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల విజయకేతనం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :హాలియా ఫిబ్రవరి:16




అబాకస్ మరియు వేద గణిత గ్లోబల్ లెవల్ పోటీ పరీక్షలో, కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు జనవరి 3 వ తేదీన స్మార్ట్ జీనియస్ వారు నిర్వహించిన అబాకస్ మరియు వేద గణిత గ్లోబల్ లెవల్ పోటీ పరీక్షలో, స్థానిక కృష్ణవేణి పాఠశాల నుండి 28 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచి అవార్డుకు ఎంపిక అయ్యారు, ఈ రోజు, వారు తమ అవార్డును హైదరాబాద్లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలోగౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ గొప్ప విజయాన్ని సాధించినందుకు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

# ఘనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ట

పాపన్నపేటలో పండుగ వాతావరణం ప్రజాగొంతుక (పాపన్నపేట,ఫిబ్రవరి 16)





పాపన్నపేట మర్రి చెట్టు వద్ద నిర్మితమైన ఆలయంలో ప్రసన్నాంజనేయ స్వామి దర్శనానికై భక్తులు బారులు తీరారు. సంస్థాన్ పాపన్నపేటలో ప్రసన్నాంజనేయ స్వామి పునఃప్రతిష్ట ఉత్సవాలు మూడు రోజులు వైభవంగా జరిగాయి. మాఘ చవితి పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో దేవత పూజలు వేద బ్రాహ్మణులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో..దిగంబర శర్మ,విశ్వనాథం శర్మ,విశేష పూజలు నిర్వహించారు. యంత్ర ప్రతిష్ట,ధ్వజ స్తంభం ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట చేశారు. రంగంపేట పీఠాధిపతి మాధావానంద సరస్వతి స్వామి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్బంగా మాట్లాడారు. జీవన ప్రక్రియ.. సాక్షాత్తు పరమాత్మ ప్రక్రియ అని అన్నారు. ప్రకృతి ప్రసాదించిన సహజ వస్తువులతో పరమాత్ముడిని పూజించాలన్నారు. ఈఉత్సవాల్లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,భారాస నాయకులు కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ భవనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# సమగ్ర ఇంటింటి సర్వే లో నమోదు చేసుకొనివారు ప్రజా పాలన కేంద్రాల్లో సమాచారం అందజేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మెదక్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు16 (ఆదివారం) ఐనప్పటికి ప్రజా పాలన సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వాళ్లకు మరొక అవకాశం కల్పించామన్నారు.టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు,ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని , ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చు అని లేదా మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు మున్సిపల్ ఆఫీసు లో ఉన్న ప్రజాపలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈరోజు నుండి 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లోఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వే లో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఎంపీడీవో రఘు సంబంధిత పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన జిల్లా అటవీ శాఖ అధికారి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం :ఫిబ్రవరి: 16



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారము నాడు నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, ధ్యానవనం ,జాతకవనం ,స్థూప వనాలను సందర్శించారు. బుద్ధ వనములోని మహాస్థూపం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ బిజీగా ఉండే వారికి బుద్ధవనం సందర్శన, ధ్యాన మందిరంలోని వాతావరణం మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. నల్గొండకు చెందిన మిత్రబృందంతో, యూత్ అసోసియేషన్ లతో కలిసి బుద్ధ వనం సందర్శించామన్నారు. వీరితోపాటు స్థానిక అటవీశాఖ అధికారులు రమేష్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన గంగం

ప్రజాగొంతుక న్యూస్//నర్మెట్ట



మండలం కేంద్రంలో మచ్చుపహడ్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్ కొన్ని రోజుల క్రితం సర్జరీ జరిగిన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం ఇసుకబాయి తండా గ్రామానికి చెందిన నూనవత్ రాజుకుమర్ నాయక్ ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు కి వారం రోజుల క్రితం యాక్సిడెంట్స్ జరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని పరామర్శించారు. మరియు బొమ్మకూరు సీనియర్ నాయకుడు మలోత్ చందర్ కుమారుడు మలోత్ హన్మంతు పాయిజన్ తీసుకుని హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా వాళ్ల కుటుంబానికి ఆత్మ ధైర్యాన్ని చెప్పినజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, కొడ్వాటూరు దేవస్థానం డైరెక్టర్ రావుల బిక్షపతి,కీషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్షరాములు యాదవ్, మండల సలహాదారులు వంగభూపాలు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, మలకపేట గ్రామ శాఖ అధ్యక్షులు లాలూ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఇనుగాల రవిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొట్టే రాజశేఖర్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భుక్య పవణ్ నాయక్, శంకర్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారుబిలి

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి జాతరలో పాల్గొని

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఉమ్మడి నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 16) సూర్యాపేట:




ఎన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జాతర లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్, బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్, కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ మోదుగు నర్సి రెడ్డి, బీసీ ఉద్యమ నాయకులు, లింగమంతుల స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ ఆవుల అంజయ్య యాదవ్,జులకంటి రాజశేఖర్ రెడ్డి, జాల నాగరాజు,యాళ్ళంల కోటేష్,సైదులు, కనకయ్య, కేశబోయిన మల్లయ్య, కుంభం వెంకన్న యాదవ్,మీర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు సాధించిన జనగామ జిల్లా వాసి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్వకేషన్ రికార్డ్ హోల్డర్స్ లో భాగంగా జనగాం పట్టణానికి చెందిన మోర్తాల దీపక్ (తండ్రి మోర్తాల ప్రభాకర్)ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు సాధించారు.ప్రపంచంలో అత్యంత ఎత్తైన వాహన రహదారి ఉమ్లింగ్ లా పాస్ (19024 అడుగులు ఎత్తు) – కార్దుంగ్ లా పాస్ (17982 అడుగులు ఎత్తు) (లడక్) ను ద్విచక్ర వాహనంతో 17 అక్టోబర్ 2023 న అధిరోహించి చరిత్ర సృష్టించాడు.దానిలో భాగంగా 15 ఫిబ్రవరి 2025 న అంతర్జాతీయ వార్షిక సెరేమోనీ లో(ఎన్సిఆర్ డిల్లీ) లో మోర్తాల దీపక్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందుకోవడం జరిగింది.దీపక్ ప్రస్తుతం జనగామ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో రేడియో గ్రాఫర్ గా పని చేస్తూ ఉన్నాడు.దేశంలో బెస్ట్ మోటార్ సైకిల్ సాహస యాత్రికుడిగా పేరు సాధించాలనేదే తన లక్ష్యంగా పేర్కొన్నాడు.ఈ ఘనత సాధించిన మోర్తాల దీపక్ కు జిల్లా వాసులు,కుటుంబ సభ్యులు మరియూ స్నేహితులందరూ ప్రశంసిస్తూ జిల్లా వాసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు సాధించిన సందర్భంగాహర్షం వ్యక్తం చేస్తున్నారు

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరు పాల్గొనండి

/ గిర్కటి నిరంజన్ గౌడ్ బిఆరెస్ మండల అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రం లో సోమవారం ఉదయం 9:30 గంటలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పైలాన్ పార్కులో కేక్ కట్ చేయబడునని బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విచ్చేయుచున్నారు కావున చౌటుప్పల మండలం/ మున్సిపాలిటీలోని వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు సీనియర్ నాయకులు రైతులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

# బండి వెంకటమ్మ దిశ దిన కార్యక్రమానికి భోజనాలు ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 16 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలం సీతారాంపురం పంచాయతీలోని సుబ్బన్న పల్లి గ్రామంలో ఫిబ్రవరి 8 వ తారీకు న కరెంట్ షాక్ తో బండి వెంకటమ్మ మృతి చెందారు.వారికి ఆర్థిక సహాయం గా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ఆదేశాల ప్రకారం ఆదివారం నాడు దిశ దిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్లు కారం సుధీర్ కుమార్,బుక్యా పత్తి లాల్ మరియు కుంజ రవి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.దీనికి సహాయ సహకారాలు అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాంద్ర ప్రభాకర్,ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి,నగాళ్ళ వెంకటేశ్వర్లు,అనుమొల సత్యనారాయణ,ఎండి అంజుం,గుర్రం కృష్ణమూర్తి,దుబ్బ వసంతరావు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంద చేశారు.

# చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన గంగుల నర్సమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ తన చిన్ననాటి స్నేహితురాలు గంగుల రాధా వారి మాతృమూర్తి మరియు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని నెరవేసుకు న్నారు. ఇలాంటి సమయంలో మనోధైర్యంతో ఉండాలని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువూరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బంపర్ ఆఫర్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్






మధిర మండలం సిరిపురం గ్రామం నందు గల శ్రీ సాయి ఫిల్లింగ్ స్టేషన్లో పెట్రోల్ మరియు డీజిల్ పంపుల నందు హెచ్పి పే యాప్ ను ఇన్స్టాల్ చేయడం జరిగింది. ఈ పంపుల ద్వారా పెట్రోల్ మరియు డీజిల్ కొట్టించుకున్నవారు ఎహె పి పే చేసినట్లయితే వారికి 100 కు 3రూపాయలు క్యాష్ బ్యాక్ లభించును కావున వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.ఇట్లు ఎహె పి పెట్రోల్ బంక్ యాజమాన్య%శీ.

# హాస్టల్లో గాలికి వదిలేసిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన

టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హాస్టల్ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాణ్యత లేని ఆహారం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోంది.రాజేంద్రనగర్ గిరిజన బాలుర హాస్టల్ను సందర్శించిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులు ఆయనతో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందించడం లేదని, నెలల తరబడి అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మీనివాస్ మాట్లాడుతూ:హాస్టల్లో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు.వారు తినే భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.హాస్టల్ అధికారులపై విజిలెన్స్ కమిటీ వేసి రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లలో తనిఖీలు జరిపించాలి.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధ్యులను చర్యలకు గురిచేయాలి.ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు రఘు ముదిరాజ్, సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని హాస్టల్ అధికారులు గాలికి వదిలేస్తుంటే, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి!



## తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం

క్యాలెండర్ ను ఆవిష్కరించిన పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి టిపి యుఎస్ సంఘం క్యాలెండర్ ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యుఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, ప్రధానకార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కంచి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు మీసాల గురుమూర్తి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు, సూర్యాపేట మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండను ఆపాలిఆపరేషన్ కాగర్ నిలిపి వేయాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నేత ఎం గిరి. ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోవిందపురంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఎం గిరి మాట్లాడుతూ దేశ ప్రజల ఆస్తులైన అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే మోడీ సర్కార్ విధానాలను వ్యతిరేకించాలని ఈనెల 9, తారీఖున బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అడవి ప్రాంతంలో ,ఆదివాసి ప్రజలను మావోయిస్టు పేరుతో ఎన్కౌంటర్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం గ్రామ సమస్య మీద పంచాయతీ ఉంటే మాట్లాడుకోవడానికి గుంపుగా వెళ్లిన అమాయక ఆదివాసి ప్రజలను భద్రత దళాలు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చిచంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఆపరేషన్ కగార్ పేరుతో అనేకమంది అమాయక ప్రజలను పార్టీకి ఎటువంటి సంబంధం వ్యక్తులను ఎన్కౌంటర్ పేరుతో చంపటం సరైంది కాదని ఇదంతా దేశ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు మధ్యభారతంలో లభ్యమయ్యే అనేక రకాల ప్రకృతి సంపదను కట్టబెట్టేందుకే పరిశ్రమలు ప్రాజెక్టుల పేరుతో ఆదివాసి గ్రామాలను ప్రజలను విస్తాపనకు గురిచేసి అడవి నుండి తరిమే కుట్రలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు అడవి ప్రాంతాల్లో నెలకొల్పుతున్న సైనిక క్యాంపులను ఎత్తివేయాలని డబల్ ఇంజన్ సర్కార్ చతిస్గడ్ లో జరుపుతున్న మారణకాండను ఆపాలని 5,6, షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీల హననంపై రాష్ట్రపతి గవర్నర్ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,ఎన్కౌంటర్ హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు సతీష్ రవి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలు కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ
ప్రజా గొంతుక ఫిబ్రవరి 16 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ఆరు గ్యారంటీలో అమలు కోసం,ప్రజాస్వామిక హక్కుల కోసం చలో హైదరాబాద్ లో ఈనెల 20 న జయప్రదం చేయండి అని మండలంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఆరు గ్యారంటీల అమలు కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ములకలపల్లి మండలం గుట్టగూడెం,రాచన్న గూడెంలో గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణలు చేశారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరు గ్యారెంటీలు 4260 హామీలు ఇచ్చి వాటి అమలు కోసం ప్రయత్నాలు కూడా చేయడం లేదని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం విసిగిపోయిన జనం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు ఇస్తారని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దినెక్కించారని ఆ విషయాన్ని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలకు పూనుకోవడం లేదని ఆయన అన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్,పోడు భూముల పట్టాలు,సీతారామ ప్రాజెక్టు నీళ్ళు,ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ఆచరణలో కూడా లేవని ఆయన అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న పోడు భూములను సాగుదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ జిల్లాలో ప్రవహిస్తున్న సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఈ జిల్లాకు ఇచ్చిన తర్వాత బయట ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు.ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుకై ప్రజలంతా అధిక సంఖ్యలో ఈనెల 20 న హైదరాబాద్ కార్యక్రమానికి పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు వంక సురేష్,దుబ్బ వెంకటేష్,మడిమి చంద్రం భాస్కర్ లక్ష్మి సరోజ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాని కంటే భక్తులకు మెరుగైన సేవలు

**లింగమంతుల స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి.. ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**







గత ప్రభుత్వాని కంటే కాంగ్రెస్ ప్రభుత్వం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందుబాటులోకి ఉంచామని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ బైకు, కార్ రేసింగ్ ను చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేనంతగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఐదు కోట్ల రూపాయలను కేటాయించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భక్తులకు అసౌకర్యాలు కలిగించకుండా అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కొనియాడారు. లింగమంతుల స్వామి ఆశీస్సులు భక్తులపై ఎప్పుడూ ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, ఎగ్జిబిషన్ నిర్వాహకులు లక్కపాక గోపాలకృష్ణ,చింతమల రమేష్, కొత్తపల్లి వెంకన్న, మెంతబోయిన తిరుమల్, రహీం, మంద కమల్, అశోక్, బండారు కమల్, అమర్, ఫైజన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో 30వేల మందికి ఉద్యోగాలు...


**తెలంగాణ యువత కోసం మంత్రి శ్రీధర్ బాబు చొరవ 'బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్' పేరిట ప్రత్యేక కోర్సు ఏటా 10వేల మంది బీటెక్, డిగ్రీ పట్టభద్రులకు శిక్ష**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-**





రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బీటెక్ పట్టభద్రులకు ప్రారంభించిన 'బీఎఫ్ఎస్ఐ – స్కిల్లింగ్' కోర్సుకు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నిర్వహఅర్హత పరీక్ష జరిగింది . వీరిలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ ఏడాది జూలై వరకు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (%ఎఱఅంబ.ఱఅ%) లో శిక్షణ ఇస్తారు. అనంతరం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ)కు సంబంధించిన హైదరాబాద్ లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో ప్లేస్ మెంట్స్ కల్పిస్తారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి, తెలంగాణను నైపుణ్యం కలిగిన మానవ వనరులకు చిరునామాగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ.. అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను తెలంగాణ యువతకు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ లో జీసీసీలను ప్రారంభించేందుకు దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతోంది. వీటిల్లో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇప్పించాలని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పించారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో అనుభవమున్న దేశీయ, యూఎస్ఏ, సింగపూర్ నిపుణులు, జీసీసీల నిర్వాహకులను సంప్రదించారు. వారి సూచనలు సలహాలతో 'బీఎఫ్ఎస్ఐ %–% స్కిల్లింగ్' పేరిట ప్రత్యేక కోర్సును స్కిల్ యూనివర్సిటీలో అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఏటా 10వేల మందికి శిక్షణ ఇస్తారు. వీరిలో 5వేల మంది ఇంజినీరింగ్, మరో 5వేల మంది డిగ్రీ పట్టభద్రులుంటారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో ఉద్యోగాలు ఇస్తారు. అంటే.. రానున్న మూడేళ్లలో 30వేల మంది తెలంగాణ యువతకు ఈ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గతేడాది సెప్టెంబర్ లో మొదటి బ్యాచ్ ప్రారంభమయ్యింది. దీని నిర్వహణకయ్యే ఖర్చును ఎక్విప్(%వనబఱజూజూ%), బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం భరిస్తుంది. విద్యార్థులు స్వల్ప అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే చాలు . సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాల కోసం అభ్యర్థుల నుంచి ఒక్కసారి రూ.5వేలు వసూలు చేస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్ లను విజయవంతంగా పూర్తి చేసినట్లు కోర్సు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం మూడో బ్యాచ్ కోసం అర్హత పరీక్షలను నిర్వహించారు. ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్( %ఎఱఅంబ.ఱఅ% )ను తరచూ సందర్శించాలని కోరారు.



# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరు పాల్గొనండి

వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

ఖిలా వరంగల్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9:30 గంటలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినోత్సవం సందర్భంగా ఉర్సు బొడ్రాయి,శంభునిపేట జంక్షన్ లో కేక్ కట్ చేయబడునని బిఆర్ఎస్ పార్టీ 41 వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ తెలిపారు.తదుపరి శంభునిపేట జంక్షన్ లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి 41వ డివిజన్ లోని వివిధ హెూదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు సీనియర్ నాయకులు,మహిళలు నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన-

తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్
ప్రజా గొంతుక న్యూస్/ రంగారెడ్డి జిల్లా బ్యూరో

తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఉదయ్ కుమార్ %ఠ% సాయి శిరీష వివాహ వేడుక ఆదివారం తలకొండపల్లి దేవకి గార్డెన్లో ఘనంగా జరిగింది.ఈ శుభ సందర్భంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, జూలపల్లి మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ రెడ్డి, అంజి మహారాజ్, అశోక్ గౌడ్, సంపత్ కుమార్, తుడుం శ్రీశైలం తదితర నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.వధూవరులకు జీవితం లో ఆనందం, సుఖసంతోషాలు కలగాలని అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు!





# చెరువులు, కుంటలు నింపడమే లక్ష్యంగా నీళ్లు విడుదల

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలంజనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి వస్తున్న నీటిని తమ్మడపల్లి, చిన్న రామచర్ల గ్రామాలలో చెరువులు, కుంటలు మరియు పంట పొలాల్లోకి విడుదల చేయడం జరిగింది. అనంతరం తమ్మడపల్లి గ్రామస్తులు తెలిపిన వెంటనే స్పందించి నీళ్లు రావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మరియు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సానిక రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి, బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి రంగు అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# బాల్య మిత్రునికి ఆర్థిక చేయుత కల్పించిన....

జిల్లాపరిషత్,హైహస్కూల్ మాన్ దొడ్డి పదవ తరగతి (2007-2008) బాల్య మిత్రబృందం. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా,రాజోలి మండలం మాన్ దొడ్డి గ్రామానికి చెందినలక్ష్మణ్,వయస్సు(32) సంవత్సరాలు గత నెల రోజుల నుండి పక్షవాతంతోబాధపడుతున్నాడు.లక్ష్మణ్ కు ఒక కొడుకు ఒక కూతురు సంతానం కలదు. కుటుంబ పెద్ద లక్ష్మణ్ పక్షవాతంతో బాధపడుతూ,కుటుంబ భారాన్ని మోయలేని పరిస్థితినిఅర్థంచేసుకున్న( 2007-2008)బ్యాచ్,కిచెందిన,జిల్లాపరిషత్ హైస్కూల్ పదవ తరగతిబాల్యమిత్రులు లక్ష్మణ్,ఇంటికివెళ్లిపరామర్శించి,వాళ్ళకుటుంబసభ్యులనుకలిసిఆరోగ్య,యోగక్షేమాలుతెలుసుకొని,బ్యాచితరపునరూ21,500/- రూపాయలు వారి చేతులమీదుగా లక్ష్మణ్,కుటుంబంఅవసరాలకుమరియుమందులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోలక్ష్మణ్ బాల్యమిత్రులుతదితరులు పాల్గొన్నారు.



# 18 న చలో హైదరాబాద్

గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయండి.
గట్టు సుధాకర్ విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు చౌటుప్పల్ మండలం
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు మునుగోడు నియోజకవర్గం లోని వివిధ మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవం గల వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ పరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని,మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

# ఆరు ఇసుక ట్రాక్టర్ లు పట్టివేత...





ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో నక్క వాని గూడెం రోడ్డు వైపు బచ్చన్నపేట ఎస్ఐ ఎస్ కె హమీద్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఆరు ట్రాక్టర్ లు ఇసుకలోడుతో వస్తుండగా వాటిని ఆపి పత్రాలను పరిశీలించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున ఆ ట్రాక్టర్ లను సీజ్ చేసి ఓనర్ డ్రైవర్ ల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్ కె హమీద్ తెలిపారు. ఇట్టి ఇసుక సదాశివపేట వాగు నుండి ఇసుకను లోడు చేసుకుని అక్రమంగా రవాణా చేస్తున్నారని,అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన-

తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోతలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఉదయ్ కుమార్ %ఠ% సాయి శిరీష వివాహ వేడుక ఆదివారం తలకొండపల్లి దేవకి గార్డెన్లో ఘనంగా జరిగింది.ఈ శుభ సందర్భంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, జూలపల్లి మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ రెడ్డి, అంజి మహారాజ్, అశోక్ గౌడ్, సంపత్ కుమార్, తుడుం శ్రీశైలం తదితర నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.వధూవరులకు జీవితం లో ఆనందం, సుఖసంతోషాలు కలగాలని అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు!

# 168 వారాలుగా విజయవంతంగా సాగుతున్న అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం - 168 వ వారం కార్యక్రమంలో భాగంగా కీ"శే బొజ్జ సీతమ్మ మరియు కీ"శే మీసాల నూకాలమ్మ ల జ్ఞాపకార్ధం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ / తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమతమ శుభకార్యాలను మరియు జ్ఞాపకార్ధ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాతలు శేశెట్టి సాంభ శివరావు, శేశెట్టి రవితేజ, రౌతు నర్సింహారావు,బూహ్యావరపు ప్రతాప్. కొంగూరు నర్సింహారావు, దొడ్డ ప్రభుదాస్,ఉమ్మలేటి మల్లికార్జునరావు, సొల్లంగి నాగేశ్వరరావు, ముమ్మనేని అరవింద్,బంటు నర్సింహారావు,చింతల రాము తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీయే దేశానికి భరోసా,యువత రాజకీయాల్లోకి రావాలి



శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాగొంతుక) : శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఏఐసీసీ కిసాన్ వింగ్ కార్డినెటర్,పంజాబ్ రాష్ట్ర మాజీ సీఎం రాజేందర్ కౌర్ కుమారుడు రాహుల్ సింగ్ సిద్దు ,నేషనల్ ఎన్.ఎస్.యు.ఐ జనరల్ సెక్రెటరీ శశి బాబు జి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు స్వామి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ మల్లికార్జున్ ఖర్గే గారు,శ్రీ కేసి వేణుగోపాల్ సీఎం రేవంత్ రెడ్డి ,,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, మంత్రుల నాయకత్వంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని, కృష్ణ యూత్ సభ్యులు ఎల్లవుడు సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,అడ్వైజర్ రాజు,సునీల్,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,శ్రీ కృష్ణ యూత్ గౌరవ అధ్యక్షులు యాదగిరి,బాలకృష్ణ,నాయకులు భరత్,జవీద్,కృష్ణ గౌడ్,హేమంత్,లక్ష్మణ్,మనోజ్,భాస్కర్,జయసాయి,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా హైటెక్స్ లో రాగం వారి వివాహ మహోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం మాదాపూర్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. మాదాపూర్ లోని వివాహమహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరయ్యారు. రాగం నాగేందర్ యాదవ్ గారు వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపి రఘనందన్ రావు , ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి , పిఏసీ చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు ,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎంబిసీ చైర్మెన్ జెరిపేటి జైపాల్ , మన్నె సతీష్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల వ కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి



శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలీస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు.హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు.జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు.హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు.ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంటల్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు . దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధికి కృషి చేస్తాం



శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాగొంతుక) : హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నందు నిర్మిస్తున్న నాల పనులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు.నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,నా దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు,గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరో సారి స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్,బంగారు బాబు, ప్రసాద్ రెడ్డి,విగ్నేశ్వర్ రెడ్డి,కృష్ణ కుమార్,మూర్తి,కన్నారవు, హరిప్రసాద్,కిషోర్, వినయ్, కుమార్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమ్మూరి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు దాచపల్లి నర్సింగ రావు కుమార్తె వివాహ వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలోని లిమ్రా గర్డెన్లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలోబచ్చన్నపేటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, సిద్దుల గుట్ట చైర్మన్ అముధాల మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, సీనియర్ నాయకులు జిల్లా రాజయ్య ,జంగిటి విధ్యనాథ్,జిల్లా సందీప్,సిద్దులగుట్ట డైరెక్టర్ లు నిమ్మ కర్ణాకర్ రెడ్డి,రామకృష్ణ,మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,సల్వాపూర్, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, గణపురం నాగేష్,బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్,రాజు, బుర్ర బాలమణి , రంగు అశోక్గౌడ్, ,చింతలకరుణాకర్ స్థానిక రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్ మాల,కొండ స్వామి,అభి వర్మ,అఖిల్, వివేక్, తదితరులు పాల్గొన్నారు...